Volume 1- Sept 2022

భారత ఎన్నికల సంఘం

# బూత్‌స్థాయి అధికారి ఇ-పత్రిక





## సందేశం

**రాజీవ్ కుమార్**

**భారత ప్రధాన ఎన్నికల కమిషనర్**

ఈసీఐ ప్రచురణ యొక్క కొత్త వెంచర్ ని పరిచయం చేయడం నాకు ఎంతో సంతోషాన్ని ఇస్తుంది, బి ఎల్ ఓ ఈ పత్రిక అట్టడుగు స్థాయి కార్మికులందరికీ సాధికారక మరియు సమ్మిలిత ప్రజాస్వామ్యాన్ని వారు అభిరుచితో చేస్తున్న పనులలో ఎంతగానో తోడ్పడుతుంది. ఈ పత్రిక లక్ష్యం ఓటర్ జాబితా పెంపుట మరియు ఓటర్ అవగాహన వ్యాప్తి చేయటంలో మా బిఎల్లోల యొక్క నిరంతర ప్రయత్నాలను గుర్తించడం మరియు అభినందించడం

భారత ఎన్నికల ప్రక్రియ అనేది ఒక బ్రహ్మాండమైన పని ఇది ప్రపంచ వ్యాప్తంగా అందరూ దృష్టిని ఆకర్షిస్తుంది. అయితే తరచుగా పోలింగ్ రోజు నాడు జరిగే కార్యక్రమాన్ని అందరూ గమనిస్తారు గాని ఆ స్థాయికి చేరుకోడానికి ప్రతి పౌరుడు ఇంటికి వెళ్లి అర్హులైన వారందరూ పోలింగ్ బూత్ కి చేరుకోవడానికి వీలుగా కావాల్సిన సమగ్ర కార్యక్రమాలు చేసేవారిని సాధారణంగా గుర్తించరు. ఇది ఒక్క రోజులో ఒక్క మనిషితో అయిపోయి కార్యం కాదు. అంకితభావం కలిగిన బాగా సిద్ధపడిన టీం యొక్క సామర్థ్యం ఈ పనులు సాధ్యమయ్యేలా చేస్తుంది

ఓటర్ నమోదు సులభతరం చేయడానికి , ఇంటింటికి వెళ్లి సర్వే నిర్వహించడం, ఓటర్ జాబితాని అప్డేట్ చేయడం మరియు పోలింగ్ రోజున సహాయపడటం వంటివి బి ఎల్ ఓ ల కీలకమైన బాధ్యతలు,

ఈ పత్రిక బిఎల్లోలను ఓటర్ అవగాహన కార్యక్రమాలు ఒక సూక్ష్మ అంశాలు మీద బలోపేతం చేసేందుకు మరియు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం మరియు స్వీప్ కార్యక్రమాల గురించి దేశవ్యాప్తంగా ప్రజల్లో చైతన్య పరచడానికి ఉపయోగపడుతుంది

బియ్యంలో పత్రిక అనేది క్షేత్రస్థాయి నుండి నిజమైన కథనాలను తీసుకురావడానికి చేసిన ప్రయత్నం ఈ పత్రిక యొక్క 16 దాని పాఠకులకు కచ్చితంగా ప్రయోజనం చేకూరుస్తుంది

ఈ పత్రికను సాధ్యమైనంత ఉత్తమమైన రీతిలో ముందుకు తీసుకుని రావడానికి అవసరాంతంగా కృషి చేసిన మొత్తం బృందానికి నేను నా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ఎన్నికల నిర్వహించడంలో మాకు ఇప్పుడు సహాయంగా ఉండే మా అట్ట అడుగు కార్యకర్తలకు ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా తరపునుంచి నేను అత్యంత వినయం గా సమర్పిస్తున్నాను

(రాజీవ్ కుమార్ )



**అను చంద్ర పాండే**

**భారత్ ఎన్నికల కమిషనర్**

భారత ఎన్నికలు నిర్వహించడానికి కావలసిన సమగ్ర కృషి యొక్క ప్రాముఖ్యతను దిగువ పేర్కొన్న ఈ మహాత్కార్యమును చూసి చెప్పచ్చు.

కోవిడ్ యొక్క సమస్య ఆత్మక సమయంలో కూడా ప్రతి హక్కుదారుడు బలంగా నిలబడి ఎన్నికలకు వీలు కల్పించే అజయ స్ఫూర్తిని ప్రదర్శిస్తూ ఎన్నికలు విజయవంతంగా స్వేచ్ఛాయుతంగా నిర్పాక్షికంగా సమ్మిళితంగా నిర్వహించడానికి భారత ఎన్నికల కమిషన్ కి తోడు పడ్డారు

ఈ ఆదర్శవంతమైన బృందం ఎన్నికలను దేశమంతటా పండుగల జరుపుకునేలా మార్చేస్తుంది. బి ఎల్ ఓ ఈ పత్రిక సమగ్ర కృషికి తార్కాండము చెబుతుంది మరియు హెూటల్ కి ఎలక్షన్ కమిషన్ కి మధ్య బిఎల్ఓ ఒక వారధిలా నిలబడి బూత్ స్థాయిలో జరిగే కథనాలను మీ ముందుకు తీసుకొచ్చే ప్రయత్నం చేస్తుంది

బి ఎల్ ఓ లు ఓటర్లకి స్నేహితుడిగా, తత్వవేత్తగా, మార్గదర్శిగా వ్యవహరిస్తారు మరియు ఎలక్షన్ ప్రక్రియలో పాల్గొనడానికి వారికి సహకరిస్తారు. బి ఎల్ ఓ ఈ పత్రిక కేవలం పనిని మాత్రమే కాకుండా బిఎల్ఓ ల ద్వారా క్షేత్రస్థాయిలో వారి అనుభవాలన్నీ బయటికి తీసుకొస్తుంది

మన ప్రజాస్వామ్యంలో అవిశ్రాంతిగా కృషిచేసి నిజమైన స్ఫూర్తితో అతి పెద్ద పండుగగా ఎన్నికలు నిర్వహించడం లో ప్రతి ఒక్క బిఎల్లోకి అంకితం చేయబడ్డ ఈ బి ఎల్ ఓ పత్రికను ప్రెసెంట్ చేయటం నాకు ఎంతో సంతోషంగా ఉంది.

క్షేత్రస్థాయిలో బిఎల్లోల్ ద్వారా చేయబడిన పనులను ఒక సంగ్రహంగా తీసుకు రావడంలో కృషిచేసిన ఈ సి ఐ మరియు ఈ సి ఓ అధికారులను నేను అభినందిస్తున్నాను

(అను చంద్ర పాండే)

# ఎడిటోరియల్ కమిటీ

ఎన్ ఎన్ బుటోలియా
సీనియర్ ప్రిన్సిపల్ సెక్రెటరీ ఓటర్ల జాబితా

అశోక్ కుమార్
డైరెక్టర్ ఐటి

కుల్దీప్ కుమార్ సహారావత్
డైరెక్టర్ ట్రైనింగ్ IIDEM

ఎన్ సుందర్ రాజన్ డైరెక్టర్ ఈవీఎం

దీపాలి మసిస్కర్
డైరెక్టర్ ఎలక్షన్ పోలింగ్

సంతోష్ అజ్మీర
డైరెక్టర్ (స్వీప్) మెంబర్ కన్వీనర్

# ఎడిటోరియల్ టీం

ఆర్కే సింగ్
కోఆర్డినేటర్ స్వీప్

అంజన్ చందక్
జాయింట్ డైరెక్టర్ (స్వీప్)

నుపూర్ ప్రవీణ్ కమ్యూనికేషన్ కన్సల్టెంట్

ఈషాఖాన్
గ్రాఫిక్ డిజైనర్

Voter Turnout App | PwD App | Voter Helpline App | cVIGIL App | Know Your Candidate App | Garuda App

NO VOTER TO BE LEFT BEHIND

# బూత్ స్థాయి అధికారి

## గురించి కొన్ని ముఖ్యమైన వివరాలు



- ఎన్నికల కమిషన్ 2016 సంవత్సరంలో ఎన్నికలు కచ్చితంగా నిర్వహించడానికి బూత స్థాయి అధికారులు నియామకం అనే భావన తీసుకొచ్చింది



- ప్రజా ప్రాతినిధ్య చట్టం 1950 లోని 13దీ(2) క్రింద ఈ బూత్ స్థాయి అధికారులను ప్రభుత్వ, సెమీ గవర్నమెంట్ మరియు స్థానిక సంస్థల నుంచి నియమించాలి



- గ్రాస్ రూట్ లెవెల్ లో ఈ బూత్ స్థాయి అధికారి ఎన్నికల కమిషన్ యొక్క ప్రతినిధి గా వ్యవహరిస్తారు. ఈ అధికారులు తనకు కేటాయించిన పోలింగ్ ప్రాంతానికి సంబంధించిన ఫీల్డ్ లో ఉన్న వాస్తవిక సమాచారం సేకరణ, పౌరుల నుండి రిజిస్ట్రేషన్ ఫారాలు యొక్క సేకరణ మరియు రివిజన్ ప్రాసెసింగ్ వంటి కార్యక్రమాలు చేస్తారు

- అతడు ఆమె ఓటర్ జాబితాకు సంబంధించిన విషయాల్లో స్థానిక ప్రజలకు మార్గదర్శిగా తత్వవేత్తగా మరియు స్నేహితుడిగా వ్యవహరిస్తారు.

- సమాచార సేకరణ ఫీల్డ్ వెరిఫికేషన్ మరియు అర్హులైన ఓటర్లు చనిపోయిన ఓటర్లు గుర్తించడం, అక్కడికి కొత్తగా నివసించడానికి వచ్చిన ఓటర్లు అందరి సమాచారాన్ని మరియు ఎన్నికల యొక్క మొత్తం పర్యవేక్షణ బిఎల్లో రిజిస్ట్రేషన్ ఆఫీసర్ తో కలిసి బాధ్యత వహిస్తారు

## బిఎల్లో మైలురాయి 100% ఆధార్ లింకేజ్

### అనేక జిల్లాలకు చెందిన బిఎల్లోలు 100% ఎపిక్ ఆధార్ లింకేజీ పని పూర్తి చేశారు: అలాంటి రెండు ఉదాహరణలు ఇక్కడ ఉన్నాయి



రాష్ట్రం: నాగాలాండ్
జిల్లా: కోహిమా
పేరు: హైరీలియాబే
హెూదా: ప్రాథమిక ఉపాధ్యాయుడు
స్కూల్ : జిపిఎస్ హెనునంబే
పోలింగ్ స్టేషన్: 7/58 హెనునంబే

రాష్ట్రం: కర్ణాటక
జిల్లా :కొప్పల్
పేరు : వీరమ్మ
హెూదా: ప్రాథమిక ఉపాధ్యాయురాలు
పోలింగ్ స్టేషన్ : 194 గవర్నమెంట్ పిఆర్ స్కూల్



# పని వద్ద బి ఎల్ ఓలు: గ్రౌండ్ నుండి సేకరించిన సమాచారం







### రిజిస్ట్రేషన్ కార్యక్రమాలు

బి ఎల్ లో రిజిస్టర్ ను అప్డేట్ చేయడం
ఓటర్ల ఇంటింటి సర్వే
పోలింగ్ కేంద్రాలు వద్ద ఫోటోగ్రాఫర్లు మరియు కోఆర్డినేషన్ పనులని క్యాప్చర్ చేయడం.
పోలింగ్ కేంద్రాల వద్ద ఏఎంఎఫ్ గురించి సమాచారం సేకరించడం
పునరావృత్తమైన ఈపి ఇసిలను తొలగించడం
డెమోగ్రాఫిక్ పరంగా సారూప్య ఎంట్రీస్లను తొలగించటం
చనిపోయిన ఓటర్లను తొలగింపు
తార్కిక దోషాల తొలగింపు

### పునఃశ్చరణ కార్యకలాపాలు

ఫారం 6, 7, 8 మొదలైనవి నింపండి
ఇంటింటి సర్వే చేయండి
ఎలక్టోరల్ రోల్లో లింగ నిష్పత్తి ఈపి రేషియో యువతీ యువకుల నమోదు వంటి అంశాలను పరిశీలించండి
ఎలక్షన్ కమిషన్ నియమాల మేరకు దివ్యాంగులను గుర్తించి నమోదు చేయండి
రాజకీయ పార్టీల బిఎల్ఎ లతో సమన్వయం చేసుకోవాలి

### ప్రీ పోల్ కార్యక్రమాలు

బి ఎల్ ఓల ద్వారా ఓటర్లకు ఓటర్ ఇన్ఫర్మేషన్ స్లిప్ ల పంపిణీ
ఏ. ఎస్. డి. ఓటర్ల లిస్టు తయారీ (చిరునామా లో లేని, చిరునామా మారిన మరియు చనిపోయిన వారి)
ఓటర్ గైడ్ పంపిణీ
2అ ఫామ్ పంపిణీ డ సీనియర్ సిటిజన్ పిడబ్ల్యుడి లు మరియు కోవిడ్ రోగగ్రస్తుల నుంచి నింపబడిన 12 డి ఫారం ని కలెక్ట్ చేసుకోవటం

### పోలింగ్ రోజు కార్యక్రమాలు

లిహెల్ప్ డెస్క్/ ఓటర్ అసిస్టెంట్ బూత్
లిపోలింగ్ ప్రక్రియ సమీక్ష

Jan 1 | Apr 1 | Jul 1 | Oct 1

## ఓటర్ నమోదు కొరకు నాలుగు కొత్త క్వాలిఫైయింగ్ తేదీల రిజిస్ట్రేషన్

ఇంతకుముందు కొత్త జనవరి ఒకటవ తేదీ లేదా అంతకుముందు 18 సంవత్సరాలు నిండిన వారికి ఓటర్లు నమోదు.
కానీ ఇప్పుడు ప్రజా ప్రాతినిధ్య చట్టం లోని సెక్షన్ 14 (బి)లో చేసిన సవరణ ప్రకారం ఒక సంవత్సరంలో ఓటరు నమోదు చేసుకోవడానికి నాలుగు అవకాశాలు కల్పించడం జరిగింది.
ఆ నాలుగు అర్హత తేదీలు జనవరి 1 ఏప్రిల్ 1 జూలై 1 మరియు అక్టోబర్ 1

| | |
|---|---|
| కొత్త ఓటర్ నమోదు | Form- 6 |
| ప్రతిపాదించిన చేరికలు ఆమార్పురి అభ్యంతరాలు/ పేర్లు తొలగింపు | Form- 7 |
| చిరునామా మార్పు/ ఇప్పటికే ఉన్న ER లో దిద్దుబాటు/ ఎపిక్ రీప్లేస్మెంట్/ వికలాంగుల మార్కింగ్ - | Form- 8 |

# స్మార్ట్ బి ఎల్ ఓ

## ఓటర్ కి సౌకర్యాన్ని కలిగించటానికి ఈసీఐ ఐటీ యాప్

### జాతీయ ఓటర్లు సేవల పోర్టల్ ఆచీ%ూ%్ఞ%x%రీచీ%ూ%రీ పూ్ఞజు%=%రీ రీజు%=%ప%x%జజు రీరీ%=%్ఞ%ూ%రీరి

చీపూ(ష్ట్టజూం://షషష.అంజూ.జఅ) అనేది ఎన్నికల సేవలను పొందడానికి పౌరుల కొరకు ఏర్పాటు చేసిన ఒక పోర్టల్. వినియోగదారులు ఈ యాప్ ని ఉపయోగించుకుని ఓటరు గుర్తింపు కార్డు కోసం దరఖాస్తు చేయడం వంటి వివిధ సేవలు, ఆన్లైన్లో సవరణలు, పేర్లు చేర్చుకోవడం, పోలింగ్ బూత్ వివరాలు చూసుకోవటం, వారి అసెంబ్లీ నియోజకవర్గం మరియు పార్లమెంటరీ నియోజకవర్గం వెతుక్కోవడం, పశీశ్ట్టి స్థాయి అధికారి యొక్క వివరాలు తెలుసుకోవడం, ఎలక్ట్రికల్ రిజిస్ట్రేషన్ సేవల అధికారి వివరాలు తెలుసుకోవడం లాంటివి ఈ యాప్ ద్వారా చేసుకోవచ్చు

### ఓటర్ పోర్టల్ (ష్ట్టజూం://శ్వితీజూశీత్%ఝ%శ్రీ.వషఱ.స్త్రశీ.జఅ/)

ఎన్.వి.ఎస్.పి. ళిచీపూరి మాదిరిగానే ఫామ్ లను సబ్మిట్ చేయడానికి ఒక మంచి సాధనంగా ఓటర్ పోర్టల్ వెబ్సైట్ కూడా అందుబాటులో ఉంది. దీనిలో కొత్త ఓటర్ల నమోదు, ఓటర్ల వివరాలలో మార్పులు లేదా సవరణలు, చిరునామా మార్పు, వివరాల తొలగింపు వంటి అనేక సేవలు అందుబాటులో ఉంటాయి. ఒకసారి ఈ వెబ్ సైట్ లో నమోదు చేసుకున్న తర్వాత గతంలో అందుకున్న సేవలు బట్టి, మరింత సులభంగా పైన చెప్పిన సేవలు ఉపయోగించుకోవచ్చు.

### ఓటర్ హెల్ప్ లైన్ యాప్

పౌరులు ఈ యాప్ ద్వారా కొత్త ఓటర్ ఐడి కి దరఖాస్తు చేసుకోవడం, ఆన్లైన్ లో ఓటర్ కార్డులో సవరణలు కి దరఖాస్తు చేయడం, తమ పోలింగ్ బూత్ వివరాలని చూడటం, అసెంబ్లీ మరియు పార్లమెంట్ నియోజకవర్గాల వివరాలు తెలుసుకోవడం, తమ బూత్ లెవెల్ ఆఫీసర్ మరియు ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ ఎవరో తెలుసుకోవటం వంటి అనేక సేవలు పొందవచ్చు. ఈ యాప్ గూగుల్ ప్లే స్టోర్ మరియు ఆపిల్ స్టోర్ లలో అందుబాటులో ఉంది

### రీషణ యాప్

ఇది పర్సన్స్ విత్ డిజేబులిటీ ల కొరకు ఏర్పాటు చేయబడిన యాప్. దీని ద్వారా పిడబ్ల్యుడి లు తమను రీషణ మార్క్ చేసుకోవచ్చు. అంతేకాక మైగ్రేషన్ కొరకు అభ్యర్థించవచ్చు. మరియు జురీ%×%జ వివరాలలో మార్క్ చేసుకోవడం ద్వారా వీల్ చైర్ కొరకు అభ్యర్థించవచ్చు. పాక్షిక వెనికిడి లోపం మరియు కంటి చూపు లోపం ఉన్న వారికి కూడా యాక్సిసబిలిటీ వివరాల ప్రకారం తగిన సేవలు పొందడానికి అభ్యర్థించవచ్చు. ఈ అప్లికేషన్ గూగుల్ ప్లే స్టోర్ లోను మరియు ఆపిల్ యాప్ స్టోర్ లోను అందుబాటులో ఉంది.

# గరుడ అప్లికేషన్

## ఒక స్మార్ట్ బిఎల్ఓ ఫారాలు మరియు ఇతర సమాచారం సబ్మిట్ చేయడానికి గరుడ యాప్ వాడతారు

దేశవ్యాప్తంగా గరుడ యాప్ ఆగస్టు 9 , 2021 నాడు అమలు లోకి వచ్చింది

కమిషన్ యొక్క ఇన్ హౌస్ ఐటి టీం ద్వారా తయారు చేయబడింది

ఇది బి ఎల్ ఓ వారి పనితీరునీ డిజిటల్ గా చేయడానికి వీలుగా ఈ ఆప్ ని తయారు చేయడం జరిగింది




### గరుడ యాప్ యొక్క ప్రధాన విధులు

- చెక్ లిస్ట్ లేదా ఫారం ల ఫీల్డ్ వెరిఫికేషన్
- %ూ%వీఖ ఏశ్యూర్డ్ మినిమం ఫెసిలిటీ/జువీఖ ఎక్స్టెండెడ్ మినిమం ఫెసిలిటీ సమాచార సేకరణ
- పోలింగ్ కేంద్రాల యొక్క జిఐఎస్ కోఆర్డినేట్స్ ను క్యాప్చర్ చేయడం
- పోలింగ్ కేంద్రాల యొక్క ఫోటోలు అప్డేట్ చేయడం
- ఫారాలు సబ్మిట్ చేయటం
- చిరునామాల్లో లేనివాళ్లు చిరునామాలు మారిన వాళ్లు చనిపోయిన వాళ్ళ సమాచారాన్ని

# క్షేత్రస్థాయి కథలు

## అడ్డంకులను బద్దలు కొట్టడం

ఎక్కువమంది అర్హత కలిగిన పౌరులు ఓటు ఓటు వేసేలా ప్రోత్సహించడానికి బిఎల్ఓ లు అనుసరించిన సంక్షేమ గమ్యాలు మరియు  ఎలక్టోరల్ వ్యూహాలు



శుక్రు మాఝీ
77, లాంజిగడ్ గ్రామం, ఒడిశా



మినింగ్ స్టార్ సాక్ మీ
30, మైరాంగ్ గ్రామం, మేఘాలయ

పితృస్వామ్య విధానాలు కొన్నిసార్లు మహిళలు సమాజంలో తగిన గుర్తింపు లేకుండా చేస్తాయి. ఈ కథ ఒడిశా రాష్ట్రంలోని కలహండి జిల్లా లాంచింగ్ తహసిల్ లో ఉన్న ఒక గిరిజన గ్రామంలో జరిగింది.

ఇక్కడ మహిళా ఓటర్ల నమోదు జాతీయ సగటు (2020) కన్నా చాలా తక్కువగా ఉండేది అంతేకాక నిరక్షరాస్యత, కుటుంబ అంతర్గత అధికార వ్యవస్థ వంటి కారణాల వలన సాధారణ అవగాహన లోపం వలన మహిళలు ఎన్నికల ప్రక్రియలో పాల్గొనలేని పరిస్థితి ఉంది.

ఇక్కడ బూత్ స్థాయి అధికారి శుక్రుమాఝీ (బూత్ 270) యొక్క నిరంతర ప్రయత్నాల వలన మహిళల ఓటర్ నమోదు శాతం 17 నుండి 67 కు పెరగడం జరిగింది (2022).

అంగన్వాడీ వర్కర్ ఆశ మరియు బిఎల్ఓ లు ఇంటింటికి వెళ్లి అవగాహన కల్పించడం ద్వారా ఈ నమోదు శాతం పెరగటం జరిగింది.  అంతేకాక దీరీరీ, ఓటర్లు ఆన్లైన్ లోను మరియు ఓటర్ హెల్ప్ లైన్ యాప్ ను కూడా ఉపయోగించే లాగా ప్రయత్నించి సఫలీకృతం అయ్యారు.



దీరీరీ మినింగ్ స్టార్ సాక్ మీ, 30, మైరాంగ్ గ్రామం, మేఘాలయ అనుసరించిన విధానం ఎంతో ప్రోసాహకరమైనది మరియు హృదయానికి హత్తుకునేది.

మా స్వామి గ్రామానికి చెందిన ఈ 52 సంవత్సరాల ప్రభుత్వ ప్రైమరీ స్కూల్ టీచర్ కి ఎన్నికల ప్రక్రియ గురించి అవగాహన తెలిపే కార్యక్రమంలో అనేక అడ్డంకులు ఎదురయ్యాయి.

ఎన్ని అవరోధాలు ఎదురైనా మొక్కవోని ధైర్యంతో అడవుల మధ్య సరైన త్రోవలేని తన పోలింగ్ స్టేషన్కు వెళ్లే క్రమంలో అతను ఎర్రటి ఎండల్లో, అనేకసార్లు చెట్లు కింద మాత్రమే తలదాచుకున్నాడు.

ఇంటింటికి వెళ్లి అవగాహన తెలిపే క్రమంలో ఆ గ్రామస్తుల నుండి అనేకసార్లు దుర్భాషలు కూడా ఎదురయ్యాయి.

ఇటువంటి కఠిన  గ్రామస్తుల సహకారం లేని పరిస్థితులలో కూడా అతను ఎన్నికల ప్రక్రియ కార్యక్రమాలను ఎంతో శ్రద్ధతో నిర్వహించాడు. గ్రామస్తుల సహకారం లేని పరిస్థితులలో కూడా అవసరమైన వారికి జురీ%×%జ కార్డు కోసం అతను తగిన సహకారాన్ని అందించాడు. క్రమంగా కొంతమంది గ్రామస్తులు జురీ%×%జ కార్డు యొక్క ఉపయోగాలను, దానిని అందించడంలో బిఎల్ఓ యొక్క శ్రమను గుర్తించి మెల్లగా దగ్గరయ్యారు.

జురీ%×%జ కార్డు యొక్క ఉపయోగం అర్థం చేసుకుని మెల్లగా బిఎల్ఓ సహకారంతో వంద శాతం ఎలక్టోరల్ నమోదు సాధించగలిగారు





# మాట ముచ్చట

## ఒక బిఎల్ఒతో సంభాషణ

**సిద్ధార్థ సంకే**
30 ఖ%ూ%్నరీ%=%ణ%ూ% అసెంబ్లీ నియోజకవర్గం, గోవా

హాయ్, నేను సిద్ధార్థ సంకే., 30 ఖ%ూ%్నరీ%=%ణ%ూ% అసెంబ్లీ నియోజకవర్గం, గోవాబీ నా పోలింగ్ బూత్ సెంట్ ఆన్స్ స్కూల్, ఈస్ట్ వింగ్, అగాలి.

ఒక బిఎల్ఓ గా నాకు దక్కిన మొదటి పని ఎలక్టోటల్ రోల్ ని వెరిఫై చేయటం. ఒక లోకల్ వ్యక్తిగా నాకు అన్ని ప్రాంతాలకు వెళ్ళటం చాలా సులువు కనుక నేను ఇంటింటికి వెళ్లి ఎలక్టోరల్ రోల్లో సవరణలు, ఏవైనా తీసివేయాల్సిన పేర్లు, మరియు చిరునామా మార్పులు, లిస్ట్ లో కొత్త పేర్ల నమోదు వంటి పనులు చేపట్టాను. నాకు ఓటర్ల నుండి మంచి సహకారం దొరికింది - అలాగే నేను కూడా వారి వివరాలను పొందుపరచడంలో మంచి సహకారం అందించాను.

ఒకరోజు ఒక సీనియర్ సిటిజన్ నుండి ఒక అభ్యర్థన వచ్చింది. అదేమిటంటే, అతని ఇంటికి పోలింగ్ స్టేషన్ కి దాదాపు 1.4 సఎ దూరం ఉన్నందువలన ఆయన ఓటు వేయటం కష్టంగా ఉన్నది, అని.

ఆయన అభ్యర్థన మేరకు పోలింగ్ స్టేషన్ ని ఇంటికి దగ్గరగా మార్చటానికి జు%=%రీ కి ఒక ప్రతిపాదన చేయడం జరిగింది. తదనుగుణంగా ఆ పోలింగ్ స్టేషన్ను ప్రస్తుతం ఉన్న సెయింట్ ఆన్స్ స్కూల్ కి మార్చడం జరిగింది.

పోలింగ్ స్టేషన్ మార్పు వివరాలు, క్రొత్త అడ్రస్ వాట్సాప్ ద్వారా మిగతా ఓటర్ లందరికీ తెలియజేయడం జరిగింది.

పోలింగ్ స్టేషన్ కొత్త అడ్రస్ కు మార్చడం వలన ఆ అభ్యర్థించిన వ్యక్తి మాత్రమే కాకుండా ఇంకా అనేకమంది సులువుగా ఓటు వేయడానికి దారి తీసింది. ఒక మంచి విషయం ఏమిటంటే 70 ఉండే పోలింగ్ శాతం ఇప్పుడు 80 కి పెరిగింది.

ఇప్పుడు నా పరిధిలో ఉన్న అందరూ ఓటర్లకు నేను బాగా పరిచయం. ఎవరికైనా ఎపిక్ కార్డు అవసరమైనప్పుడు వాళ్లు నాకు మెసేజ్ చేస్తారు, మరియు నేను అవసరమైన సహకారాన్ని అందిస్తాను.

ఈ పోలింగ్ స్టేషన్ పరిధిలోని అందరూ నేను వారికి ఎన్ వి ఎస్ పి లేదా ఓటర్ హెల్ప్ లైన్ వెబ్సైట్లోనూ అలాగే గరుడ యాప్ ద్వారా మంచి సహాయాన్ని అందిస్తానని తెలుసుకున్నారు.



भारत निर्वाचन आयोग

# Election Commission of India




# AADHAAR-EPIC Linkage

## Another step towards reliable & robust electoral roll

**Link your AADHAAR with EPIC by ũlling the New Form 6B**

*AADHAAR -EPIC linkage is Optional*

